# సమున్నతి

## సమున్నతి ఫైనాన్షియల్ ఇంటర్ మీడియేషన్ అండ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

రిజర్వు బేంక్ ఆఫ్ ఇండియా మాస్టర్ సర్కులార్ ఆధారముగా ప్రవేశ పెట్టిన సులభతర, ఆకర్షనీయమైన వ్యాపార సరళితో ప్రవేశపెట్టిన నిబంధనావళి ( మాస్టర్ సర్కులార్ డి.యన్.బి.ఆర్.(పి.డి.)సి.సి.నెంబరు 054/03.10.119/ 054/03.10.119/2015-16 తేది 1.7.2015 )

**************************************************************

సర్కులార్ ద్వారా ఆర్.బి.ఐ.వారు ఆన్ గోయింగ్ బేసిస్ లో అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చుటవల్ల, భవిష్యత్తులో సర్కులార్ నకు సంబందించిన మార్పులు, చేర్పులు ఫేర్ ప్రాక్టీస్ కోడ్ లో ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయబడును

1. నిబంధన ఉద్దేశము :-

ఈ క్రింది ప్రయోజనాలతో నిబంధనలను ఏర్పాటు చేయడమైనది.

1. లబ్దిదారులకు నాణ్యమైన సేవలు అందించుట

2. పరస్పర సంభాషణలద్వారా సంస్థ మరియు లబ్దిదారుల మధ్య ఆరోగ్యకరమైన సద్భావాలు మెరుగు పరచుట, కంపెనీ అభివృద్ధి కొరకు కస్టమర్లనుండి మంచి సూచనలను ఆహ్వానించుట

3. కంపెనీపై కస్టమర్లకు సద్భావము ఏర్పరచుట

II. నిబంధనావళిని వర్తింపజేయుట

కంపెనీవారు అందించు అన్ని ఉత్పత్తులపైనా నిబంధనలు వర్తిస్తుంది

కస్టమర్ల ఆర్థిక వనరుల అభివృద్ధికి అనుకూలముగా అనేక రకములైన వుత్పత్తులను కంపెనీ ప్రవేశ పెడుతుంది

కస్టమర్లకు అందించు ఉత్పత్తులపైనా నియమావళి వుండును

III. ఋణముల మంజూరు కొరకు దరఖాస్తు విధానము, ప్రాసెసింగ్

1. ఋణములు పొందువారితో అన్ని లావాదేవీలు, ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రాంతీయ భాషలోనె వుండును లేదా అతను అర్థము చేసుకొనగలుగు భాషలో వుండును

2. లోన్ అప్లికేషన్ ఫారాలలోని విషయాలు కస్టమర్లకు ఉత్సాహము కలిగించుననుటలో సందేహములేదు. యన్.బి.ఎఫ్.సి.ల నిబంధన, నియమావళి కస్టమర్లకు తెలిపి వారి సందేహాలను తీర్చగలరు. తద్వారా కస్టమర్ సముచిత నిర్ణయము తీసుకొన గలరు. అప్లికేషన్ తో పాటు లోన్ కొరకు సమర్పించవలసిన ఇతర డాకుమెంట్లు ఏమిటో ఆ వివరాలు అందించబడును.

3. తీసుకున్న అన్ని లోన్ అప్లికేషన్లకు పుచ్చుకున్నట్లు రసీదులు ఇవ్వబడును. కస్టమర్ల లోన్ విషయము ఎన్ని రోజులలో పరిష్కారము కాగలదు అనే విషయము రసీదులో వుండును

IV. లోన్ మంజూరు కొరకు నియమ నిబంధనలు:-

లోను మంజూరైన విషయము కస్టమర్ కు అతనికి అర్థముకాగల భాషలో తెలియజేయబడును. లోన ఎంత మంజూరు అయినది, నియమ నిబంధనలు, వడ్డీ రేటు, తెలిపి కస్టమర్ ఒప్పుకున్న ఈ నియమనిబంధనలు సంతకము చేయించి మావద్ద వుంచుకొనబడును.

Scanned by CamScanner

2. ఆలస్యముగా చెల్లించునట్లయితే అపరాధ వడ్డి విధించబడుననే విషయము అగ్రిమెంటునందు పెద్ద అక్షరముతో ముద్రించ బడినది.

3. లోను మంజూరు అయినసమయములో లేదా పైకము చెల్లించు సమయములో అన్ని కస్టమర్లకు అనగా ఋణము తీసుకొనువారు అందరికి కస్టమర్ల సమ్మతితో పూర్తిచేయబడిన అగ్రిమెంటు కాపీ, దానికి ఎన్ క్లోజ్ చేసిన కాగితాలు అన్నీ ఋణము పొందువారికి ఇవ్వబడును.

V. లోన్ల మంజూరు మరియు అప్పటికి అప్పుడు మార్పులు కాబడు నిబంద నియమావళి

1. ఏదేని షరతులు మార్పులు చేసినచో అట్టివి అప్పుతీసుకొను వారికి ప్రాంతీయ/అతనికి అర్థమయ్యే భాషలో తెలియజెయబడును. చెల్లింపులు, వడ్డీ చెల్లింపు మార్పులు, సర్వీసు చార్జీలు, ప్రీ పేమెంట్లు, వెంటనే తెలియజేయబడునమ. అన్ని మార్పులు, చేర్పులు సంస్థ ఎరుకతోను, నిబంధనలతోను చేయబడును.

2. అగ్రిమెంటు షరతుల మేరకు లోను వసూలు విషయములో క్రమబద్దీకరణ చేయబడును.

3. ఋణ పైకము పూర్తిగా చెల్లించిన తరువాత సెక్యూరిటీ పత్రములన్నియూ వాసను ఇవ్వబడును. ఎద్దైనా బకాయిలున్నచో ఋణము తీసుకున్న వారికి నోటీసులు పంపి తదుపరి చర్య గైకొనబడును.

VI. జనరల్

1. అగ్రిమెంటు షరతుల ననుసరించి చెల్లింపులు జరిగినచో సంస్థ మరియే యితర కార్యకలాపములతో జోక్యము కలుగజేసుకోదు.

2. ఒక వేళ లోన్ యితరుల ద్వారా చెల్లించదలుచుకుంటే, అందుకు అంగీకారమా, లేదా అనునది సంస్థ 21 రోజుల లోపల పార్టీకి తెలియ జేయబడును.

3. లోన్లు వసూలు చేయుటలో సంస్థ తరపున ఎవ్వరూ ఋణములు వసూలు చేయు విధానములో ఎటువంటి దౌర్జన్యములు చేయరు, కండబలము చూపరు, రౌడీయిజం వుండదు. సౌమ్యత, సున్నితత్వము అనునది ఋణములు వసూలుచేయువారికి అవసరము అనునది వారికి తెలియజేసి అందుకు సంబందించిన శిక్షణ మా సంస్థలో పనిచేయు అటువంటి ఋణములను వసూలు చేయువారికి యివ్వబడును.

4. ముందుగనే లోన్లు చెల్లించినట్లయితే వాటిపై ఎటువంటి అదనపు పైకమూ ససూలు చేయరు

VII. బోర్డు ఆఫ్ డైరెక్టర్ల బాధ్యత

బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు ఏదేని సమస్యలు ఎదురైనచో అట్టివి సామరస్యంగా, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను పరిష్కరించబడును. లేదా మరికొంత పెద్దలచే వాటిని పరిష్కరించబడును. ఈ విషయమై బోర్డు ముందు వుంచి చర్చించబడుమ.

viii. ఈ సమస్యలను కస్టమర్ల దృష్టికి కూడా తీసుకొని వెళ్లుటకు వీటిని నోటీసు బోర్డులపై అతికించబడును.

(ఎ) ఎవరేని సమస్యలను లేవ నెత్తినచో వారి పూర్తి వివరాలతో సహా అనగా అతని పేరు, విలాసము, టెలిఫోన్ నెంబరు, వారి సమస్య బోర్డువారికి, కస్టమర్లకు తెలుపబడును.

(బి) కస్టమర్ సమస్య ఒకనెలలోపు పరిష్కరించకున్నచో గ్రీవెన్సు రిడ్రెస్సల్ అధికారి వారికి ఫిర్యాదు చేయవచ్చును. అనగా సంబందిత ఆఫీసర్ ఇన్ చార్జి లేదా ప్రాంతీయ కార్యాలయపు ఆర్.బి.ఐ. యొక్క .యన్.బి.యస్. వారి దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించబడును.

( 3వ పేజీ చూడాలి )

Scanned by CamScanner

పబ్లిక్ నోటీసు అనునది కస్టమర్లకు క్షుణ్ణంగా అన్ని సందేహాలు తీర్చుటకు ఉపయోగ పడుతుంది. తద్వారా కంపనీ లావాదేవీలు, వడ్డీ రేటు, ఎప్పటికప్పుడు మార్పులు, సవరణలు మొదలగునవి కస్టమర్ తెలుసుకొనుటకు వీలుంటుంది. పైగా గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆఫీసర్, వారి సేవలు, ఆర్.బి.ఐ. రీజినల్ కార్యాలయము యొక్క వివరాలు తెలిసికొన వచ్చును.ర్ల

IX. భాష, ఉత్తర ప్రత్యుత్తరాలు:-

ఉత్తర ప్రత్యుత్రరాలు వారి మాతృభాషలో వుంటుంది, కార్యకలాపాలు వెబ్ సైట్ లో వుంచబడును

X. వడ్డీ రేటు:-

(ఏ) ఫండు విలువ, మార్జిన్, రిస్కు, గ్రేడేషన్ నిబంధనలు ఇవన్నీ అప్లికేషన్ లోనే వివరించబడింది

(బి) ఫండు విలువ, మార్జిన్, రిస్కు, గ్రేడేషన్ నిబంధనలు వెబ్ సైట్ లో వుంచబడుమ. వడ్డీ రెట్ల హెచ్చింపులు, సవరణలు ఎప్పటికప్పుడు వెబ్ లో వుంచబడును.

(సి) హెచ్చించిన వడ్డీ వివరాలు, వాటి వసూలు కస్టమర్ అకౌంటులో నూ తెలుపబడును

(డి) సిద్ధాంతాలు, క్రమబద్ధీకరణ, వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్, ఇతర చార్జీలు అన్ని వివరాలు సంస్థ యాక్టుకు లోబడి వుంటుంది

xi. ఫైనాన్సు ద్వారా పొందిన పొందిన వాహనములను తిరిగి తీసుకొను విధానము

పైనాన్సు కట్టకున్నచో అటువంటి వాహనములను మేము తీసుకొను షరతులు అప్లికేషన్ లో తెలుప బడివున్నది. సంస్థ

నియమ నిబంధనల ప్రకారము

(ఎ) బండిని సీజ్ చేయుటకు ముందు నోటీసు పార్టీకి జారీ చేయబడును

(బి) నోటీసు లేకనే ఎందుకు సీజ్ చేయడమనేది తెలుపబడును

(సి) సెక్యూరిటీ తీసుకొనుట

(డి) బండి అమ్మకము లేదా వేలమునకు ముందు ఆఖరి అవకాశము యిచ్చు పద్ధతి

(ఇ) కస్టమర్ వాహనాన్ని తిరిగి పొందే పద్ధతి.

(ఎఫ్) వెలకు అమ్ముట లేక వేలము వేయుట. అటువంటి నిబంధనల కాపీ కస్టమరు కు యివ్వబడును

xi. సెక్యూరిటీగా వుంచబ.డిన బంగారాన్ని తాకట్టు పెట్టే విధానము

పై తెలిపినదే కాక బంగారు నగలు తాకట్టు పెట్టే విషయములో సంస్థ ఈ క్రింది నియమాలు కూడా పాటిస్తుంది

(ఏ) ఆర్.బి.ఐ. కె.వై.సి. నిబంధనలు పాటించేట్టు చూడటము. సమయము పొడిగించు విషయములో షరతులను పాటించుట

(బి) నగలు తీసుకొన్న వాటి విషయమై నిబంధనలు, కస్టమర్ నమ్మకము వమ్ముకాకుండుటకు చర్యలు తీసుకొనుట.

( 4వ పేజీ చుడాలి )

Scanned by CamScanner

(సి) బంగారు నగలపై మీ ఆధిపత్యము కొరకు కొన్ని సూచనలు

(డి) తాకట్టు పెట్టిన నగలను భద్రపరచుటకొరకు సంబందిత ఉద్యోగులకు తగు సూచనలు, జాగ్రత్తల విషయములో తగు శిక్షణ ఇవ్వబడినది. ఈ వసతి బ్రాంచ్ లలో కల్పించుట లేదు.

(ఇ) తాకట్టు పెట్టుకున్న బంగారు నగలను ఇన్ షూరెనసు చేసి వుంచెదరు

(ఎఫ్) సకాలములో పైకము కట్టకున్నచో నగలను వేలము వేయబడును. అన్ని నియమ నిబంధనను అనుసరించి వేలము జరిపించెదరు.

(జి) వేలము విషయముగా రెండు వార్తా పత్రికలలో అనగా ఒక ప్రాంతీయ పేపరులో, మరొకటి జాతీయ దినపత్రికలో ప్రకటన చేయబడును.

(హెచ్) విధానాల ప్రకారము మాయంతట మేమే వేలములో పాల్గొనము

(ఐ) బంగారాన్ని బోర్డు వారిచే అంగీకరించబడిన వేలముదారులచే మాత్రము వేలము వేయ బడును.

(జే) వేలము అంగీకరించబడిన సంస్థ నిబంధనముల ననుసరించియే జరుపబడునమ

(కె) వేలము వేయు పద్ధతి లోన్ అప్లికేషన్ లో వివరించబడినది

XII. సంస్థయొక్క కార్య కలాపాలు, నియమ నిబంధనల విషయము మేనేజ్ మెంటు వారిచే రెవ్యూ చేసి సదరి రెవ్యూ కాపీని బోర్డు ఆఫ్ డైరెక్టర్సు వారికి సమర్పించబడును. తాజా సవరణలు, నియమ నిబంధనములు ఎప్పటికప్పుడు కంపెనీ వెబ్ సైట్ లో వుంచ బడును.

The English terms and conditions of the firm (company) as it is translated into Telugu

by

19.3.2019

S. GOVINDA REDDY
Senior Stenographer & Pricipal,
The College of Stenography,
Mittoor,Chittoor (A.P.) Pin-517001

Cell: 9441981505, 08572-228678

THE COLLEGE OF STENOGRAPHY
Date. 19.3.2019
CHITTOOR-517001

Scanned by CamScanner